గోలకొండ పత్రిక


ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 | హైదరాబాదు—దక్కన్. | REGISTERED No. M. 2185

సం॥ ౨ { ప్రభవ సంవత్సర మార్గశిర బ॥ ౨ శనివారము (౧౦ డిసెంబరు ౧౯౨౭) } సంచిక ౯౭

వెలువడినది !   ప్రకటనము

రెడ్డికుల నిర్ణయచంద్రిక



రెడ్లు క్షత్రియులని ప్రమాణములతో నిరూపించు నుత్తమ గ్రంథము. అనేక పండితులు సదభిప్రాయమిచ్చియున్నారు. ప్రతి రెడ్డియొక్క ప్రతియాంధ్రుడును చారిత్రిక దృష్టితో చదువదగిన గ్రంథము.

౧౫౦ పుటలు ... ... ఉత్తమ కాగితములపై ముద్రింపబడినది.

రెండు పటములు ... ... ఆర్టు కాగితములపై ముద్రింపబడినవి.

శ్రీ॥ మహాముని కావ్యకంఠ గణపతి శాస్త్రిగారు

౧౫ పుటల యుపోద్ఘాతము వ్రాసియున్నారు.

వెల ౧—౮—౦ మాత్రమే.

దొరకు స్థలము——

మేనేజర్ గోలకొండ పత్రికా కార్యాలయము

త్రూపు బజారు, హైదరాబాదు దక్కన్.

వితంతూద్వాహ విజయము

(ఒక సంస్కర్త)

ఇటీవల హైదరాబాదు వాస్తవ్యులును వైశ్యకుల భూషణులునునగు శ్రీయుత పురం రంగయ్య గారికిని మద్రాసు వాస్తవ్యులగు శ్రీయుత భగవంతం గుప్తగారి దత్తపుత్రిక యగు వితంతు యువతికిని పలూను నగరమందు శ్రీయుత మోతే నారాయణ రావు వకీలు గారింట జరిగిన వివాహము పలువిధముల నిజాం రాష్ట్రమున ముఖ్యమై పదిగా తలపబడవలసి యున్నది. పలూను నగరమున నీ యుద్వాహమెంత వైభవముగ జరిగినదో పత్రికా పాఠకులకు విదితమే కదా. సికింద్రాబాదులో నివసించు వణిక్శిరోమణుల కుటుంబములు బంధువులుగా పోయి యుండుట గొప్ప విజయమని చెప్పదగును. శ్రీయుతులు బచ్చు వీరన్న శ్రేష్ఠి, దండు వెంకటయ్య గుప్త, మందిగిల్ల జగదీశ్వరయ్య శ్రేష్ఠి, పులిగిల్ల అంజయ్య గుప్త, ముటుపూరి ఈశ్వరయ్య గుప్త, వుసుత లింగయ్య గుప్త, భీమారపు రామచంద్రయ్య గుప్త, గోపిశెట్టి అంజయ్య గుప్త, రాచమల్లి వీరేశలింగం గుప్త గార్లను ఇంక నితరేక సంపన్న కుటుంబములు వివాహ కార్యమున పాల్గొనుటయు, నల్లగొండ జిల్లా సూర్యాపేటలోని వైశ్య సంఘము పక్షమున శ్రీయుతులు బాలభిక్షశెట్టి లింగయ్య గుప్త, రామారావు నరసయ్య గుప్త గార్లు వెళ్లి వివాహవిధియందు ఉత్సాహముతో చేరి యుండుటయు అంతరించిన గొప్పగా కట్నములు చదివింపబడుటయు విశాఖాంకనములు కావు. పై కుటుంబముల వారి బంధుజాలములందరు ఈ సంస్కారములను అంగీకరించిన వారైరి. వివాహానంతరము హైదరాబాదు వధూవరులు వచ్చిన తరువాత ఈ నగరవాసులు ఎట్టి ఆక్షేపణయు చేయక యుండుటయు, ఉస్మాను గంజులో కన్యకా పరమేశ్వరీ సమాజ సభ్యుల వలననగా చేరి పరుపబడిన వైశ్యసభయందు, వితంతూద్వాహమునకు ప్రతికూలముగా నొక వైశ్యుడేనియు ఉపన్యసించుటకుగాని అభిప్రాయముల ప్రకటింపకగాని యుండుటయు మం రాజ్యమునందీ సంస్కారమునకు వైశ్యులలో కలిగిన పరివర్తనమును చాటుచున్నది ఈ వివాహమునకై కృషి సలిపి కృతకృత్యులైన నగర బ్రాహ్మణ వైశ్యసేవా సంఘము వారి కార్యదీక్ష ఎంతేయు ప్రశంసింపదగినది

కొన్ని మాసముల క్రింద రెడ్లలో నొక వితంతు వివాహము సీతారాం బాగులో వైభవముగ జరిగిన సంగతియు, దానిలో నగరములోని రెడ్డి మహాశయు లందరును పాల్గొనిన వార్తయు మా పత్రికా పాఠకులు మరచి యుండరు. బ్రాహ్మణులలో కూడ కొన్ని వితంతూద్వాహములు జరిగియే యున్నవి. ఈ విధముగ ఈ రాజ్యమున నిట్టి వివాహములను ఏ కులమువారును అటంకపెట్టువారు లేరని ధృవపడినది. ఈ యాచారము ప్రతిఘటించు మొకటికల దాటినది. ఉపేక్షించి చూచు రెండవ దశయు దాటినది. ఆమోదించునట్టి మూడవదశ మన రాష్ట్రములో ఆరంభమైనది. ఈశ్వరుడిట్లె ఇతర దురాచారముల మన సంఘమునుండి వాడదోలు గాక!

శ్రీమద్వనపర్తి సంస్థానాస్థాన విద్వాంసులైన కంఠీరవాచార్యుల వారికి

1 సం. బహిరంగలేఖ

ఆర్యకులావతంసా!

1 ఇప్పుడు జరుగుచున్న వాద ప్రతివాదములలో పుట్టుక చేతనే వర్ణోత్పత్తియైనదా? లేక గుణకర్మ విభాగములచే వర్ణోత్పత్తియైనదా? అను నీ రెండు విషయములలో తాము పుట్టుక చేతనే వర్ణోత్పత్తియైనదని వాదించు వారిలో నొకరై యున్నారని మేము పరస్పరముగ విని తమ వాదమగు „జన్మచేత వర్ణోత్పత్తియైనదను విషయమును ఖండించుట కొరకై ఈ వ్యాసమును వ్రాసి పంపుచున్నాము.

2 ఇందున మావాద మెట్లున్నదన „శ్రుతి॥ బ్రాహ్మణోస్య ముఖమాసీత్, బాహూ రాజన్యః కృతః ఊరూ తదస్య యద్వైశ్యః, పద్భ్యాం శూద్రో అజాయత’ అను శ్రుతిని ఋగ్వేదము 10 వ మండలమునందును 2 కృష్ణ యజుర్వేద తైత్తిరీయారణ్యక 3 వ ప్రశ్నమందును 3 శుక్లయజుర్వేదము 31 వ అధ్యాయమునందును అథర్వణ వేదము 19 వ కాండమునందును 4 కొంత మార్పుతో సామవేదము నందును గలదు.

3 ఈ ఋక్కునందు మొదటి వాక్యము నందు క్రియ ‘ఆసీత్’ రెండవ వాక్యమందున్న ‘కృతః’ మూడవ వాక్యమందున్న ‘కృతః’ యను క్రియ యధ్యాహారముగ నాలుగవ వాక్యమందున్న క్రియ ‘అజాయత’ యను [illegible] పదములు ఈ ఋక్కునందు ప్రయోగింపబడి యున్నవి. ఇట్టి ధాతువుల యర్థములు భిన్నము లగుటచే [illegible] తెల్లమయ్యె [illegible]. ఎట్లన్నను ‘ఆసీత్’ అనగా అయెను. ‘కృతః’ యనగా చేయబడెను. అధ్యాహారమైన కృత శబ్దమునకు గూడా నిదియే యర్థము. అటుపిమ్మట ‘అజాయత’ యనగా పుట్టెను. అనియిట్లు భిన్నార్థముల గు భిన్నపదములు ప్రయోగించుటకు కారణము కొంచమాలోచింప [illegible].

4 ఇందుల యర్థమేమన్నను „పద్భ్యాం శూద్రో అజాయత’’ శూద్రుడు పాదములవలన బుట్టినాడు అని యిట్లు పాదములవలన బుట్టెనని శ్రుతియందు చెప్పబడె మనుష్యునకు శూద్రత్వము మొదటి జన్మయనగా శుక్ల శోణిత జన్మయని చెప్పబడినది. అటుపిమ్మట „బాహూ రాజన్యః కృతః, ఊరూ తదస్య యద్వైశ్యః’’ ఇందలి వాక్యమునందు కృత శబ్దమునకు జేయబడెనని గదా! ఇంతవరకు యర్థమును చెప్పియుంటిమి. అందువలన శుక్లశోణిత సంయోగముచే జనించిన మనుజుడు కృషి గోరక్షణ వాణిజ్యము మొదలగు గుణములచే ప్రవర్తించుచుండెడు నట్టివాడు వైశ్యుడుగను, శౌర్య ధైర్య గాంభీర్యాదికము గుణములు గలిగి భూపరిపాలన, జనరక్షణ, శత్రుసంహారణము మొదలగు కార్యములయందు ప్రవర్తించుచుండెడు నట్టివాడు క్షత్రియుడుగను జేయబడుచున్నాడు. అను నీ యభిప్రాయము చేతనే శ్రుతియందు కృధాతువు ప్రయోగింపబడినది. ఇట్లే [illegible] ననేక [illegible] క్షత్రియుడు వైశ్యుడు గూడా ద్విజులని చెప్పబడుచున్నారు. వండి యిట్లు కృధాతువుచే ప్రయోగింపబడిన వైశ్య క్షత్రియులు శాంతికమైన మానసిక గుణములుగలిగి [illegible] ప్రవర్తించుచుండెడువారో, అట్టివారు బ్రాహ్మణులగుచున్నారు. అందువలననే శ్రుతియందు „ఆసీత్’’ అను క్రియాపదము ప్రయోగింపబడి యున్నది. ఇయ్యది 3 జ్ఞాన జన్మయని చెప్పబడును. ఇందులకు ప్రమాణముగనే మనుస్మృతి 2 వ అధ్యాయము. 169వ శ్లోకము శ్లో॥ మాతురగ్రేధిజననం ద్వితీయం మౌంజిబంధనం. తృతీయం యజ్ఞదీక్షాయాం’’ అను వాక్యమువలన తెలియుచున్నది. ఈ శ్రుతి „బ్రహ్మోత్పత్తి రూపేణ బ్రాహ్మణానాం సృష్టిం [illegible] బ్రహ్మవాదినాం [illegible]’’ అను విద్యారణ్య భాష్య [illegible] సారముగ సృష్టి విషయమునందుగూడా [illegible] యున్నది. [illegible] గూడా [illegible] చున్నది.

5, ఇంకను తైత్తిరీయ సంహిత 6.1 4,33వ మంత్రమందు „శ్రుతి॥ అధిష్టాయ బ్రాహ్మణః’’ అందురు, మరియు తైత్తిరీయ యజుర్వేద బ్రాహ్మణము 2వ అష్టకము 5 వ ప్రపాఠకము 33వ మంత్రమందు „శ్రుతి॥ [illegible] బ్రహ్మ [illegible] మరియు శతపథ బ్రాహ్మణము. 8. 2 1 40వ మంత్రమందు „శ్రుతి॥ [illegible] బ్రాహ్మణ [illegible]’’ ఇట్లే మాత్రమే గాక „వాక్యం॥ ఏకం జన్మ శుక్ల శోణిత సంభూతంబు [illegible] ద్వితీయంతు విద్యా జన్మ, మాతా [illegible] గాయత్రీ పితా ఆచార్యః’’ అను యిట్లు విద్యారణ్య భాష్యము 33 వ సూత్రమందు [illegible] „సూ॥ బ్రాహ్మణో నావేష [illegible] తస్మాద్రాజన్య వైశ్యావపి [illegible] ఇత్యేవా వేదయితా [illegible] బ్రహ్మచేవనగా వేదములవలన బుట్టినవారము. అందువలన రాజన్య వైశ్యులు దీక్ష చేసిరని [illegible] బ్రాహ్మణ శబ్దము ప్రయోగింపతగినదని [illegible] చున్నారు. ఇందుకు [illegible] వ్రాసిన భాష్యమును జూడుడి. „భాష్యం॥ [illegible] బ్రాహ్మణత్వమితి [illegible] బ్రాహ్మణాః [illegible] వేదాత్ [illegible] దీక్షితే [illegible] వాక్యములన్నియు పై యభిప్రాయమునే బోధించుచున్నవి.

6. వెండియు ఛాందోగ్యోపనిషత్ చతుర్థ ప్రపాఠకము ద్వితీయఖండము. తృతీయమంత్రమున „శ్రుతి॥ అహాహరేత్వా శూద్ర॥ అను వాక్యములో రైక్వ మునీశ్వరుని జానశ్రుతిని గూర్చి „శూద్ర’’యని సంబోధించియున్నాడు. ఈ జానశ్రుతి జన్మచేత శూద్రుడు. రైక్వుని యొక్క యుపదేశమువలనే జ్ఞానజన్మమును తృతీయ జన్మను బొందియున్నాడు. అందువలన నీ జానశ్రుతి జన్మచేత శూద్రుడైనను జ్ఞానవంతుడైనాడని తెలియుచున్నది.

ఇప్పటి [illegible] „సూ॥ శుగస్య తదనాదర శ్రవణాత్తదాద్రవణాత్ సూచ్యతే హి’’ అను [illegible] ప్రమాణముగ [illegible] జానశ్రుతి [illegible] శూద్రుడని సంబోధించి చెప్పినాడు గాని [illegible] ఏల [illegible] „శ్రుతి [illegible] ప్రయోగ [illegible] బ్రాహ్మణ [illegible] గోత్రములు మొదలగు [illegible] ప్రయోగ [illegible] బ్రాహ్మణ [illegible] ప్రయోగింపబడి [illegible] శూద్ర [illegible] అని యిట్లు [illegible] శూద్ర [illegible] ప్రయోగించి [illegible] ప్రయోగములు [illegible] ప్రస్తావింపబడి యున్నది [illegible] ప్రస్తావించి [illegible] అన్యాయము [illegible] ప్రస్తావించుటయే గాక, బ్రహ్మ [illegible] శూద్రాధికారము [illegible] శూద్రత్వము [illegible] యున్నది. [illegible] సంబంధము లేక యున్నది [illegible] శ్రుతి [illegible] వారలకు [illegible] చున్నాము.

8 ఇంతియేగాక „సూ॥ సంస్కారపరామర్శాత్తదభావాభిలాపాచ్చ’’ అను నీ సూత్రము [illegible] జానశ్రుతి శూద్రుడని [illegible] చున్నాము. ఎట్లన్నను ఈ జానశ్రుతి క్షత్రియుడైన చైత్ర రథుడను వానితో సమాన ప్రవృత్తిగ సంచరించుచు వచ్చెను, ఆతనితో సమానమైన, విద్యాయుతుడని జానశ్రుతి ధరించుచు [illegible], ఇతడు శూద్రుడు గాడని [illegible] క్షత్రియుడై యున్నాడనియు, ఇట్లుగ జెప్పుచున్నాము. ఇయ్యది సరియగు నభిప్రాయము గాదని మా యభిమతము. ఏల

యున్న మత్క్షత్రియుడైన ధృతరాష్ట్రునితో సమానచిహ్నములను గ్రహించి అతనితో గూడి సంచరించు చుండిన విదురుడేమైనను క్షత్రియుడై యుండెనా? లేదని గదా చెప్పవలయును. మరియు దుర్యోధనునితో సమాన చిహ్నములు ధరించి సంచరించుచున్న విదురుడేమైన క్షత్రియుడని పిలిపించు కొనెనా? లేదనిగదా ఇది యెటులయును. అందువలన శూద్రుడైన జానశ్రుతి క్షత్రియుడో వైశ్యుడో క్షత్రధనునితో సంబంధము గలుగజేసుకొని సంచరించి నంతమాత్రమున క్షత్రియుడని చెప్పుటకు వలనుపడదు. అందుచే యిత్యాది సరియగు పూర్వపక్షము గాదని ముమ్మాటికి చెప్పుచు మన్నాము.

9 రెండవది ౹౹శూ॥ సంస్కార పరామర్శాత్తదభావాభిలాపాచ్చ" అను నీ సూత్రము చేతను జానశ్రుతి శూద్రుడు గాడని వచించు చున్నారు. ఎట్లన్నను బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులను త్రైవర్ణికులకే వేదమునందు ఉపనయనాది సంస్కారము చెప్పి యున్నది. శూద్రులకుపనయనాది సంస్కారము శృతులయందు చెప్పి యుండలేదు గనుక ఈజానశ్రుతి సంస్కారములుగలిగి బ్రహ్మవిద్యోపదేశార్హుడైయుండుటచేతశూద్రుడు గాడని వచించెదరు. ఇది సరియగు వాక్యార్థము గాదు. ఏలయన్నను వేదచతుష్టయములో త్రైవర్ణికులకే యుపనయనాది సంస్కారము విధించి యుండలేదు. మరియు బ్రహ్మోపదేశమునకైతేనో సాధనచతుష్టయ సంపత్తి గలవాడైనను బ్రహ్మోపదేశార్హుడని ఉత్తర మీమాంసా శాస్త్రము వచించుచున్నది. మోక్షమునకైతేనో! ౹౹స్త్రీలో వైశ్యా స్తథా శూద్రాస్తేపి యాంతి పరాంగతిం౹౹ అను నీ ప్రమాణము చొప్పున పాపయోనులయందు బుట్టిన వారైనను జ్ఞానవంతులగు వారలు మోక్షార్హులై యుందురని వచింపబడి యున్నది. ఇట్టి స్థితిలో పైపూర్వపక్ష మెట్లు సిద్ధాంతమగునో ద్యోతకము గాలేదు. అందు వలన జానశ్రుతి శూద్రుడై యుండెనని వచించు చున్నాము.

10 మరియు ౹౹శూ॥ తదభావనిర్ధారణేచ ప్రవృత్తేః౹౹ అను సూత్రము చేతను [illegible] ముచే బలపరచుటకై కొందరు జాబాలి పుత్రుడగు సత్యకాముడు శూద్రుడు గాడనియు బ్రాహ్మణుడై యుండుట చేతనే గౌతమఋషి బ్రహ్మోపదేశము చేసి యుండెనని వచించెదరు. ఇత్యాది సరియగు సత్ప్రాయము గాదు. ఏలయన్నను, ఈ జాబాలి పుత్రుడగు వాడు మొట్టమొదట గౌతముని వద్దకువెళ్లి బ్రహ్మోపదేశము చేయుమని యడుగ నామహర్షి ఈ జాబాలి పుత్రునిగూర్చి నీ గోత్రమేమని ప్రశ్నించెను. అందులకు జాబాలి పుత్రుడు నేనే గోత్రమునందు బుట్టితినో నాకంగతి తెలియదని ప్రత్యుత్తరమిచ్చెను. అంతట నా మహర్షి జాబాలి పుత్రునిగూర్చి చెప్పిన దేమన్నను నీవు నీతల్లివద్దకు వెళ్ళి విచారించుకొని యనుగమ్మనుమని చెప్పి బుత్తెంచెను. అటువమ్మట నీ జాబాలి పుత్రుడు తన తల్లివద్దకు వెళ్ళి నా గోత్రమేదా నాతో చెప్పుమని యడుగ అందులకామె ౹౹బహ్వహంచరంతీ పరిచారిణీ యౌవనే౹౹ నేను యౌవనమందు పరిచారిణినై బహువిధముల సంచరించుటచే నీగోత్రమును నేను తెలుసుకొని యుండలేదని ప్రత్యుత్తరమిచ్చెను. అంతట నా జాబాలిపుత్రుడు గౌతముని దగ్గరకువెళ్లి తన తల్లి చెప్పిన విషయమునే చెప్పినందుపై గౌతముడు నీవు సత్యమును చెప్పితివి గాన యిట్టి సత్యమును వచించువాడు బ్రాహ్మణుడై యున్నాడు అందువలన నీదికొంగకు నీ పేరు సత్యకాముడని పిలువబడు చుండునని చెప్పుచు నా సత్యకామునికి బ్రహ్మోపదేశము చేసినట్లు తెలియబడు చున్నది

సశేషము

వైశ్య సేవాసంఘము
సికింద్రాబాదు

వైశ్యులు వితంతూద్వాహముల చేసికొనకూడదు?

ప్రశ్న—కులభ్రష్టు లగుదురనియా?

ప్రత్యుత్తరము—అట్టి వివాహముల గావించుకొన్న భార్యాభర్త లిరువురును యేక జాతీయులై యుండుటచే కులభ్రష్టు లగుదురనుటకు వీలులేదు.

ప్రశ్న—పాతకము సంభవించుననియా?

ప్రత్యుత్తరము—బహిరంగ వ్యభిచారమునకంటెను, భ్రూణ హత్యలకంటెను కాటికి కాళ్లుజాపిన ముసలివాండ్రకు తమ పసిబిడ్డల నమ్ముకొనుట కంటెను, స్వభార్యలుండగా కులటల తమ యింటనుంచుకొని వారితో సంసారము చేయుట కంటెను, తమ స్వగృహములనే వ్యభిచార వసతి గృహములుగా మార్చి తమ భార్యల వ్యభిచారమున దింపి ధనము సంపాదించుటకంటెను యింకా యిప్పటికాలములో జరుగుచుండెడు యిటువంటి కార్యములనేకములకంటెను వితంతూద్వాహము పాతకము అనుటకు బుద్ధిమంతులెవరును యంగీకరింపరనుట సత్యము.

ప్రశ్న—ఇందుకు శాస్త్రమేమి చెప్పుచున్నది?

ప్రత్యుత్తరము—శాస్త్రములో కూడను కూడదను యిరువదిపుల నాటి వాదములకును స్పష్టముగా యాధారములు కనబడుచునే యున్నవి. వితంతువులకు వివాహములు కూడదని బోధింపబడినచోట నావితంతువులు, తలల గొరిగించుకొని పుష్పములేని చప్పిడి యన్నము దినమున కొక్కమారు భుజియించుచు దర్భ చాపలపై పరుండుచు బ్రహ్మచింతనలో కాలము గడుపవలెనని విధించి యున్నది. అంతియేకాని యిప్పటివలె ముత్తైదువల రీతిగా సర్వ సౌఖ్యముల ననుభవించుచు యథేచ్ఛ చందములతో కాలము గడుపుమని విధించి యుండలేదు కాబట్టి శాస్త్రరీత్యా చూచినను వితంతూద్వాహములకో, లేనిచో తలబోడులు గావించి పై చెప్పినరీతి నుంచుటకో సమ్మతించవలసి యుండును

ప్రశ్న—వారితో భోజన భాజనములు సల్పు యుక్తమంతరమా?

ప్రత్యుత్తరము—నేటికాలము హోటళ్ళలోను ఇంగ్లీషు రెస్టారెంటులలోను నానాజాతుల వారలచే తయారు చేయబడిన పలహారము [illegible] చేయబడిన బిస్కట్లను, రొట్టెలను, ఐస్ క్రీములను, సోడాలను తినుచు బీరు, బ్రాండి, విస్కీలను సేవించుటకంటెను కాఫీ హోటళ్లలో శూద్రులతో కలిసి పులిహోరా దధ్యోదనముల మెక్కుటకంటెను సదుద్దేశ్యముతో వితంతూద్వాహముల చేసుకొన్న స్వజాతీయులతో కలిసి సహపంక్తి భోజనమున పలుసు, అలుగడ్డ చూరలతో అన్నమును భోంచేసిన దోషమని న్యాయాన్యాయస్వరూపమును గుర్తెరిగిన వారెవరును చెప్పనొప్పరు.

సోదరులారా! ఏ యాచారముల నాచరణలోనికి తెచ్చిన కొంత పాపము తగ్గునో యవియే ధర్మములు. వాటిని సాహసించి ప్రోత్సహించుటయే ప్రతివారికిని కర్తవ్యము.

ఇట్లు
కార్యదర్శి

గ్రంధ స్వీకారము

నం ౨౩. అష్టావధానము

శ్రీయుత దోమా వెంకటస్వామి గుప్తగారు శతావధాని

ఈ యవధానము ౹౹శ్రీ మద్భావనామాఋషి ఆద్యాంగాయ స్వాములవారి దివ్య సన్నిధియందు కవిగారిచే జరుపబడినది. ఇందు రథ, కుండలిబంధ పద్యములున్నవి. ఇవి వీరి పాండిత్య విశేషమును ప్రకటించుచున్నవి. మరియు "భావనామాఋషి యతీశ్వర వచనరత్నమాలిక" యను నీ అవధానముతో గూడ ప్రచురింపబడినవి. అవధానము చాలబాగుగ నున్నది. కవిగారాంధ్రులకు చిరపరిచితులు బహుగ్రంధకర్తలు

నం ౨౨ దేశోద్ధారక ఆంధ్ర భాషానిలయ కార్య నివేదిక

ఈ గ్రంథాలయము కుమ్మమూరు నందున్నది. ఇందు ౧౩ పత్రికలు తెప్పింపబడు చున్నవి. సంస్కృతాంధ్ర గ్రంధములు మొత్తము ౧౧౩౧ ఉన్నవి. ఆదరణీయము ఉచితముగా లభించినవి. గ్రంధాలయ కార్యదర్శిగారు చాల యుత్సాహవంతులు. ఈ నివేదిక సంవత్సరములో సుమారు ౨౦ సభలు చేసియున్నారు ఇది చాల ప్రశంసనీయము

మాయీ నివేదిక కాలమువరకు గ్రంధములు పంపినందుకు కృతజ్ఞులమని తెలుపుచున్నాము.

వివిధ విషయములు

ఆంధ్రవిశ్వ విద్యాలయ పట్టప్రదానోత్సవము

ఆంధ్రవిశ్వ విద్యాలయ ప్రథమ పట్ట ప్రదానోత్సవము అత్యంతోత్సాహముతోను ఆనందముగను జరిగెను. బెజవాడ పురమంతయు ఉత్సవ దినమువలె నుండెను. కాన్వొకేషను కొరకు డి. పి. డబ్ల్యు కార్యాలయము చేయవను ప్రత్యేకముగా ఏర్పరుచబడిన పందిరిలో సభ జరిగెను. సభా మండపమంతయు పూర్తిగ ప్రేక్షకులచే నిండిపోయెను. స్త్రీలుగూడ పెక్కండ్రు విచ్చేసిరి. ప్రొ చాన్సెలరు గారుగూడ వచ్చిరి. గవర్నరుగారధ్యక్షత వహించిరి. విద్యాధిపులును ప్రఖ్యాత పురుషులునగు సర్. ఆర్. వెంకటరత్నం నాయుడు గారు, కె. రామానుజాచార్యగారు వేదం వెంకట్రాయ శాస్త్రిగారు గౌరవ డాక్టరు బిరుదములతో గౌరవింప బడిరి. శ్రీమతి శ్రీనివాసగారు అర్జునరు బి. ఇ. డి అభ్యర్థులను ఛాన్సెలరుగారికి ఎరుక పరచెను. వారికి బి ఇ. డి (ట్రెయినింగు) డిగ్రీలొసంగబడెను. సభకు రాజాలని యితరులు ౮ గురికి గూడ యీడిగ్రీ ఒసంగబడెను బి. ఎ. డిగ్రీని ౧౪౦ మంది స్వయముగా పుచ్చుకొనిరి. సభకు రాజాలనివారు ౩౦ మంది డిగ్రీని పొందిరి. శిరోమణి డిగ్రీ ౫ గురికి విద్వాను డిగ్రీ ౨ గురికి ఒసంగబడెను. మున్షి ఫాజిలు డిగ్రీ ఒక అభ్యర్థి పొందెను.

అమెరికాలో మద్యనిషేధ ఫలితము

అమెరికా ప్రభుత్వపు గత సంవత్సరపు నివేదికవలన ఈ విశేషములు తెలియుచున్నవి. ఈసారాయి నిషేధము అమలులో పెట్టిన నాటినుండియు ౮౦ లక్షల సారాయి నిషేధ నోల్లంఘనమునకై జరిమానాగాను, ౫౦ వేల జేయిలు దండనలును విధింపబడెను.

క్రొత్త ఫోర్డు మోటారు కారులు

ఫోర్డు తన క్రొత్త రకపు మోటారు కారును అంగడిలో ప్రవేశపెట్టెను. దీనిరాక ౫౦ వేల దినపత్రికలలో ప్రకటించెను. ఈ క్రొత్త కారు చేసినవారి అంచు బాటులో నుండుటయే గాక పెద్దమనుష్యులు, శ్రీమంతుల నాణెమునకు కూడ తగియున్నది

వివాహవయస్సు గూర్చిన చట్టము

రాబోవు మద్రాసు శాసనసభా సమావేశమున డాక్టరు ముత్తులక్ష్మి రెడ్డి గారిచట్టము ప్రవేశ పెట్టుదురు. దీని వలన ౧౬ ఏండ్లలోపు బాలుర యొక్కయు ౧౪ ఏండ్లలో బాలికల యొక్కయు పెండ్లి జరుపువారికి ౬ నెలల సాధారణపు కారాగార శిక్షయు వేయి రూపాయల జరిమానాయు విధింప నగును. బాల్యవివాహముల వలన గలుగు బాల్యవైధవ్యము, మాతృశిశు మరణములు, స్త్రీల విద్యావిహీనత, శారీరక బలహీనత, మున్నగు అనర్థముల బాపను చట్టము ప్రవేశ పెట్టబడు చున్నది.

నూతన ఆర్థిక సభ్యుడు

భారత ప్రభుత్వమునకు సర్ జార్జి షూస్టరు గారు నూతన ఆర్థిక సభ్యునిగా నియమింప బడిరి [illegible] కార్యమును ప్రవేశింతురు. ఆ పదవిని సర్ బ్లాకెట్ గారు [illegible] నియమింపబడినది. భూ [illegible] మన్త్రి పాలించవలెను [illegible]

మద్రాసు కార్పొరేషను వినాశము

అఖిలభారత పారిశ్రామిక ఖద్దరు ప్రదర్శనమునకు మద్రాసు కార్పొరేషనువారు ౧౦ వేల రూపాయలు విరాళ మొసగిరి.

ఉష్ణదేశ మహాసభ

సప్తమ ఉష్ణదేశ మహాసభ ఈనెల ౫ వ తేదిని కలకత్తాలో సమావేశ మయ్యెను. బెంగాలు గవర్నరుగారు కార్యక్రమము ప్రారంభించిరి. సుమారు ౭౦౦ ప్రతినిధులు విచ్చేసి యుండిరి. వీరిలో ౯౦ మంది విదేశములనుండి వచ్చియుండిరి. తదితరులు భారత దేశమందలి అన్ని ప్రాంతములనుండి వచ్చినవారు. ప్రతినిధులు మలేరియా, ప్లేగు, నులిగడుపు మున్నగు రోగముల గూర్చియు, ఔషధములు, శస్త్ర చికిత్స గూర్చియు చర్చించిరి.

బొంబాయి క్వాడ్రాంగ్యులర్ క్రికెట్టు పందెము

హిందువుల నోడించి మహమ్మదీయులు యూరోపియనుల నెదుర్కొనిరి. మొదటి యిన్నింగులో మహమ్మదీయులు ౫౯ రన్నులు మాత్రమే చేయగలిగిరి. యూరోపియను బౌలరు పెండేసు ధాటికి వీరాగలేక ౩ గంటల లోపుగనే తమ ఆట ముగింపవలసి వచ్చెను. మొదటి యిన్నింగులో యూరోపియను ౨౧౪ రన్నులను జేసిరి. రెండవ యిన్నింగులో మహమ్మదీయులు అద్భుతముగ ఆడి ౪౩౭ రన్నులను చేయగలిగిరి. విజయము వీరికబ్బినట్లు తోచెను. కాని యూరోపియనులు అతి జాగ్రత్తతో ఆట మొదలిడిరి. ఈ ౭ గురు ఆటగాండ్రే ౨౮౦ రన్నులు చేయగలిగిరి. మహమ్మదీయుల మొత్తము కంటె అప్పటికే ఒకరన్ను హెచ్చియుండగను, ఆట ముగించి విజయము గొనిరి.

ఆంధ్ర ప్రముఖులకు బెజవాడ సన్మానించుట

గాంధి ఉద్యానవనమున నొక మహాసభ జరిగి కలకత్తా విశ్వ విద్యాలయ వేదాంతాధ్యాపకులగు శ్రీయుత రాధాకృష్ణ గారికిని, మహామహోపాధ్యాయ కళాప్రపూర్ణ బిరుదాంకితులగు బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయ శాస్త్రి గారికిని, మద్రాసు విశ్వవిద్యాలయోపాధ్యాయులగు శ్రీ రఘుపతి వేంకటరత్నం నాయుడు డి. లిట్ గారికిని, శ్రీమాన్ కాంచి రామానుజాచార్యులు ఎల్. ఎ. బి. యల్ గారికిని, అభినందన పత్రములతో పాటు విజయవాటిక నగర స్వేచ్ఛా బిరుదము (Freedom of the city of Bezwada) ను ఒసగబడెను.

అఖిలభారత వస్తు ప్రదర్శనము

ఈ ప్రదర్శనమునకు విదేశవస్తువులను ప్రదర్శింపబడు కొందఱు అభ్యంతరపెట్టినందున నట్టి విషయము ఆలోచించుటకు గాను ఆ ౮–౧౨–౨౮ సాయంకాలము కాంగ్రెసు నగరమందు ఆహ్వాన సంఘ సమావేశము జరిగియు తీర్మానమా మోపించబడెను. ప్రదర్శింపబడిన వస్తువులు విదేశీ వస్తువులతో మార్కెట్టులో పోటీకి రాగలందు వల్లనను, ఆ వస్తువులకు [illegible] నొసగుకట్టివేయుము నైయుండవలెను.

అఖిలభారత ముస్లిమ్ సమితి

ఈ సమితి కార్యనిర్వాహక సభ ఢిల్లీలో ౧౧ వ తేదిని జరుగును. ఆసభయందు సమితి సమావేశము ఎచ్చట జరుగవలెనని నిర్ణయింప బడును. అయినను లాహోరులో జరుగవలెనని యెక్కువ మంది యభిప్రాయపడుచున్నారు.

ఖరగుపూరునమ్మె

గత రెండు మూడు మాసములనుండి ఆందోళన హేతుకమైన యీ సమ్మె సమాప్తి నొందవచ్చినది. కార్మికులు వాదులను పరిష్కరించుకొనగలిగిరి. పంచాయితు రాగాలు నాగపూరు రైల్వే ఏజెంటుతో గత నెల ౨౫ వ తేదిన కలసిరి. అక్కడినుండి వారు భారత ప్రభుత్వపు సభ్యుడగు సర్ జార్జి రైనిగారిని సంప్రదించి విషయములన్నిటిని తెలిపిరి. దానిపై ప్రభుత్వము వారికుత్తరువిచ్చిరి. వర్క్‌షాపులు మూసివేయబడిన దినములలో కార్మికులకు పూర్తి జీతము లివ్వవలెను. రెండునెలలు కార్మికులు రైల్వే ఏజెంటుకు తృప్తికరముగ పనిచేసినచో యీ సమ్మెదినముల పూర్తి జీతమివ్వబడును. ఈ ఉత్తరవు ఫలితముగా కార్మికులు ౩౦ తారీఖున పనిలో చేరవలెనని తెలియుచున్నది.

బొంబాయి కార్పొరేషను కార్మికులు

ఈ నెల ౨౨ తేదిని వీరి సమావేశము జరిగి.. జాజ్ వాలాగారధ్యక్షత వహించిరి. తమ బొంబాయి మ్యునిసిపల్ కమిషను నవలోకింప నవసరములేదని, అసంతుష్టి వెలిపిరి. రాయలుకమిషను బహిష్కరింప వలెననియు, ఆ కమిషనువారు బొంబాయిలో వచ్చిన దినమున కార్పొరేషనులోని అన్ని శాఖల పనివారును సమ్మెకట్టి ఆదినము పని మానవలెననియు తీర్మానము చేసిరి.

రాయలుకమిషను

రాయలుకమిషను విషయమై యెట్లు ప్రవర్తింప వలెనను నది నేటి ముఖ్య విషయమై యున్నది. అనేక సభలు వివిధ సంఘములు, ప్రముఖులు, భిన్నాభిప్రాయముల నొసగుచున్నారు. భారత దేశమంతటికి నన్వయించు సమిష్టి కార్యక్రమము మింకను నిశ్చయింపబడలేదు.

బొంబాయి శాసనసభలో అల్లుభాయి దేశాయి గారు కమిషను అంగీకరింప రాదనియు, గవర్నరు, మంత్రులు, శాసనసభ సభ్యులు దానితో నెట్టి సంబంధము కలిగియుండరాదనియు, నొక తీర్మానము ప్రతిపాదింప నున్నారు. మధ్య పరగణాల శాసనసభలోకూడ జి. యస్. గుప్త గారిటువంటి ప్రతిపాదన చేయనున్నారు.

ఇక పంజాబులో సర్ శివ [illegible] అధ్యక్షతను [illegible] బహుమతియు, ప్రభుత్వ నూతన సంస్కరణను మార్పనియు, మున్నగు [illegible] ముందు సమయమున భారతీయులకు నొసంగబడి, ఇప్పుడవి నిరాకరింప బడినవి. కొందఱు ఏమైన పంఘము బహిష్కరించుట తప్పు వేఱు మార్గము లేకున్నచో [illegible] కమిషను బహిష్కరించ కూడదని తలచుచున్నారు

జిన్నాగారు, సర్ అబ్దుల్ రహీమ్ గారి నాయకత్వమున సభలు, బొంబాయి బ్రాహ్మణేతర సభవారు, కమిషను బహిష్కరింప నెంచినారు. కాని లాహోరు మహమ్మదీయులీసు అంగీకరింపక యిట్లు ప్రకటించుచున్నారు అధిక సంఖ్యాక సంఘము వారి వలన (హిందూసంఘము) కేవలము న్యాయమగు హక్కులను బడయజాల కున్నందున, ప్రస్తుత రాజకీయము వెనకటి మతపు స్పష్టభావముకమునకు మారితలంపులో ధర్మ విరుద్ధమగు ఒప్పంద బడికను వచ్చి మహమ్మదీయులకు విశ్వాసము కలిగించ వలెను, బెంగాలు మహమ్మదీయులు లాహోరు వారితో కలిసి నిందించు చున్నారు

గోలకొండ పత్రిక

ప్రథమ సంవత్సర మార్గశిర బ॥ ౫

శనివారము

ఆంధ్ర విద్యార్థి మహాసభ

ఈ సభావిషయములు వేరుచో ప్రకటింపబడినవి. పురుషోత్తముగారి యధ్యక్షకోపన్యాసమునందలి రెండుమూడు విషయములను మరల మేము ఎత్తిచూప గోరుచున్నాము.

వీరు ప్రకృతి విద్యావిధానమును గురించి ముచ్చటించుచు నిట్లభిప్రాయపడిరి: "మాతృదేశమునకును మాతృదేశ విజ్ఞానమునందును స్వగృహమునందును సన్నిహితులగు ప్రజలందును ప్రేమను గలిగింపజాలని విద్య నిరర్థకము." ఇది కాదనంగరాదు నిశ్చయము. మన పాశ్చాత్యవిద్య మనకు నేర్పబడు శిక్షణము మాతృదేశాభిమానమును బురికొల్పునది గాదు. ఇంగ్లీషు విద్యార్థికి "మాతృదేశము" "యూనియన్ జాక్ ధ్వజము" ఎట్లుత్తము భావోద్రేక జనకము లగునో నట్లు హైందవ విద్యార్థులందు భారతదేశము, దాని భక్తి యుద్బోధకము కాకున్నది. ఇంగ్లీషువారు మనకు ప్రకృతస్వాములై యిబ్బందులు కలిగించినవారయినను వారి దగ్గఱనుండి మనము నేర్చుకొనవలసిన సుగుణములలో దేశభక్తి ముఖ్యమైనది. అయితే యిందు కొంతభేదము మనము కల్పింప వలసినది. ఇంగ్లీషువారి దేశభక్తి పరదేశ వినాశకరముగా నున్నది. వారు తమదేశమునంత గాఢముగా ప్రేమించువారు కావుననే వారు ప్రపంచమును మ్రింగివేయుచున్నారు. (Earth Hunger) అందువలననే వారి సామ్రాజ్యముపై సూర్యుడస్తమించడు. మనము కోరున దదికాదు. పురుషోత్తముగారు సెలవిచ్చినట్లు "ఇతరులకు మనము భయపడకూడదు. ఇతరులు మనలజూచి భయపడకూడదు" మన దేశభక్తి సర్వమానవ సౌభ్రాతృత్వ సహాయకారిగా నుండవలయును. మనమెట్లు స్వాతంత్ర్య కాంక్షులమో యితరు లట్లే. కావున నట్టిభక్తి మన విద్యార్థులలో నవతరింప జేయవలయును.

ఈ భక్తిని గూర్చి యెట్లు? దానికి ప్రొఫెసరుగారిట్లు చెప్పియున్నారు.

"కళ, కవిత, జీవితము, ప్రేమగేయము నృత్యము, ఉత్సవము, వసనధారణము, అలంకారము, భగవదారాధన, మున్నగు సకలవిషయములందును సహజముగ దేశీయ విజ్ఞానము విస్ఫురితముగ వెల్లడించినట్టి ఆత్మవికసన మార్గాంగములే మాతృభావము"

ఈ విషయములన్నింటితో మేమేకీభవించుచున్నాము. జాతీయతకు ముఖ్యసాధనము లివియే.

ప్రొ॥ ఫెసరుగారి యుపన్యాసములో సాంఘికవిషయమై వెల్లడియైన విషయములు చాల మంచివి. సంఘమభివృద్ధి కావలయునని మొదట స్త్రీలనే యభివృద్ధి పరచవలయును. భావిమాతలగు బాలికల యభివృద్ధికన్న సాధారణముగా బాలురయందే యెక్కువ శ్రద్ధవహించుట హానికరమైనది. ఇట్టి దృష్టివిధానమును (Angle of Vision) మార్పవలెను. అధ్యక్షుల యభిప్రాయమును గనుడు.

మన స్త్రీలింకను వీధికెంగ మెరుగకుండ అంతఃపురములలో బంధింపబడుచునే యున్నారు. మనదేశమునో లక్షలకొలది సోదరు లస్పృశ్యులుగా భావింపబడి అవమానితులై వంచుచునేయున్నారు. మనపౌరోహితులింకను ధనముకొరకు వారికిని మనకునుగూడ తెలియని మంత్రములను చదువుచునే యున్నారు. మనమతము అతిబాల్యవివాహములను ప్రోత్సాహపరచుచు విధవా వివాహములను నిరసించుచుండుట్టి మన పరాశర స్మృతులును మనమింకను ప్రమాణ గ్రంథములు కాదగునా?

స్త్రీలయొక్కయు. అస్పృశ్యులయొక్కయు దుస్థితిని గుఱించి మనల బహుబోధకు లెచ్చరించి యున్నారు. ప్రొ॥ ఫెసరుగారు పురోహితులను గుఱించి, స్మృతులను గుఱించి యు చెప్పిన వాక్యములు కాలానుసరణముగ సమంజసములు. వేయి రెండువేల సంవత్సరముల క్రిందటి పరిస్థితులను శాసించు ధర్మములు బౌద్ధ జైనస్లాంక్రైస్తవ మత సంఘర్షణముచే భావపరివర్తనము చెందుచు ప్రకృతి పరిణామమునకు దెచ్చిన యీ కాలమున కెట్లు సరిపడగలవు? ఋషులు పదునెనిమిది సంవత్సరముల క్రిందటనే మాయమైపోయిరో నాటినుండి యొక్క ఋషియైనను సృష్టించ నేరనిదా భరతమాత? ప్రత్యల్పవిషయమునకు శాస్త్ర ప్రమాణము గోరు సంఘము శాస్త్రమునకు దన దాస్యమును బ్రకటించుకొనునేగాని యదియభివృద్ధిసూచన కాదు.

ఆంధ్ర విద్యార్థుల సభ ఆంధ్రవిద్యార్థుల యొక్క భావ్యభివృద్ధిని సూచించుచున్నది. ఆంధ్రులలో నభివృద్ధి కావలసిన యంశములనేకములున్నవి. ఆంధ్రులు హిందూస్థానమందలి యనేకేతర రాష్ట్రసోదరులకన్న వెనకబడియున్నారు. మనలో పరిశోధకులు, కవులు, శాస్త్రజ్ఞులు. మున్నగువారు విశేషముగా బయలుదేరవలయును. ఆంధ్రవిద్యార్థులీ యాదర్శముల దృష్టిపథమునందుంచికొని యాంధ్రనామము దిగంతముల వ్యాపింపజేయుదురుగాక!

బెంగాలు నిర్బంధితులకు సహాయము

సుమారు ౭ సం॥ల నుండి బెంగాలు ప్రభుత్వమువారు విచారణ లేకయే నిర్బంధించు పద్ధతి నవలంబించి యున్నారు. ప్రస్తుతము ౭౫ జెయిలులోను, ౧౫౫ గురు తమ యిండ్లలోను, ౯౫ జెయిలు బయటను ౫౫ గురు రాష్ట్ర మావలను నిర్బంధించబడి యున్నారు. వీరిలో ననేకులు కుటుంబ పోషకులుగా నుండుటచే, దిక్కులేక అనేక సంసారములు పాడైపోయి, తిండిలేక మాడుచున్నారు. బెంగాలు పల్లెలలో నిర్బంధింప బడినవారికట్లు శుశ్రూషయు తిండిగాని, వసతిగాని లేకపోవుటచే దుర్భరముగ నున్నది. వీరందరి సహాయార్థము ౫౦ వేల రూ॥ ప్రారంభముగను, ప్రతినెలకు ౫ వేల రూ॥ చందాయును పోగుచేయ తీర్మానమయినది. శ్రీయుత సుభాస చంద్రబోసుగారు యీ నిధికి పాలకునిగా నుం[illegible] ఈ నిర్బంధకులెల్లరు దేశ సేవాపరులై యిట్టి [illegible]ష్టముల ననుభవించుచుండుటచే దేశీయులెల్లరు వీరికి సాయ మొనరింప వలెనని శ్రీ॥ శ్రీనివాసయ్యంగారు, డాక్టరు అన్సారీగారు, సేన్ గుప్తాగారు మున్నగు దేశీయ నాయకులొక ప్రార్థన గావించి యున్నారు. ప్రవరాళను [illegible] పై విజ్ఞాపనమున పంపవలెను. శ్రీ॥ శ్రీనివాసయ్యంగారు అఖిల భారత మహాసభాధ్యక్షులు; మైలాపూరు; మద్రాసు.

బర్మా రైల్వే కంపెనీ

బర్మా రైల్వే ఒక కంపెనీవారిచే నడుపబడుచున్నది. వీరి [illegible] [illegible] [illegible] పరిసమాప్తి కాగానే [illegible] [illegible] ప్రభుత్వమువారు [illegible] [illegible] భారత ప్రభుత్వమువారు [illegible] ఈ [illegible] భారత దేశ [illegible]

స్థానిక వృత్తాంతములు

వైద్యశాల

ఉస్మానియా వైద్యశాల మెడికల్ విభాగమునకు డా. గోకలేవాలాగారు ఔషధ మహాసభలో పాల్గొనుటకై కలకత్తా కేగినందున వారి స్థానమున డా: గోరఖ్నాధ్ గారు నియమింపబడిరి.

వెకరింపు

నల్లగొండ ఇంజరీయుకులకు గార్డెన్ గారిని మహ్మదలీ సుబేదారుడు వారి బంగ్లాకుపోయి ఏవో కుత్సితముల వాక్యిచున్న నిర్బంధముతో తీసినవని బెదరించెను. ఈ సమాచారము స్థానిక రక్షక శాఖవారికి తెలుపబడెను. ఫలితమునకై యెదిరిచూచుచున్నారని నిజాంవిజయ పత్రిక తెలుపుచున్నది.

ప్లేగు రిపోర్టు

సికింద్రాబాదునందు మొత్తము మీద ౫ గురు వ్యాధిగ్రస్తులయి ౨ మరణించిరి. బొల్లారములో ౧ మరణించెను. హైదరాబాదు నగరములోపల ౨ వ్యాధిగ్రస్తులయి ౨ మరణించిరి.

కాచిగూడెము	౧	వ్యాధిగ్రస్తుడు	౧	మరణించిరి
సుల్తానశాహీ	౧	,,	౧	,,
చుడీబజారు	౧	,,	౧	,,
రహీంపూరా	౧	,,	౦	,,
ఖైరతాబాదు	౧	,,	౧	,,
బాకారం	౦	,,	౧	,,

సమీప గ్రామములందు:—అంబరుపేటలో ౧ మరణించెను. మొత్తము ౫ గురు వ్యాధిగ్రస్తులయి ౫ గురు మరణించిరి.

మార్పు

నల్లగొండ జిల్లా అన్వాలు తాలుకా దారులకు ఉపేక్ష గారిని అన్వాలు తాలుకానుండి సుర్యాం తాలుకా దారీగ మార్పుబడిరని నిజాం విజయపత్రిక తెలుపుచున్నది.

అల్వాల జాతర

ప్రతి వత్సరమువలెనే ఈ జాతర మహారాజా బహాదూరు గారి జాగీరగు అల్వాలయందు కడు వైభవముతో జరుపబడినది. హైదరాబాదు సికింద్రాబాదు నుండి మహారాజు మొదలగు వ్యాపారులు చేసే జాతరలో ప్రతి దినము పాల్గొను సంఖ్య ౨౦,౦౦౦ వేలకు౦డు లెక్కకు తేలుచున్నది, వచ్చినవారి ముఖములలో మహోత్సాహము చాలనే కనబడుచుండెను.

మహారాజా బహాదూరు గారు రాజ్యము నందలి ఉద్యోగులకును జాగీరుదార్లకును, సేనాధికారులకును ఉపహారవిందు చేసిరి. నిజాంత నత్తాలందు రథోత్సవము వాడుకకును తిలకించిరి. ఇచ్చిన వాటిలో ముఖ్యులు ఆనరబుల్ సర్ ఎలియట్, గార్ఛౌకీ సతీ మణి, నవాబు జలీలుద్దౌలా నవాబు ఖ్వాజుల్ ముల్కు, మెంబర్లు, నవాబు జులీఫ్ఖాన్, నవాబు ఇక్బాల్ జంగ్ బహదుర్, నవాబు సా: మహమ్మదు గారు, సర్ కిషన్ ప్రసాదు, మహారాజా సికిందర్ జాన్ సహాయాధిపతులు, పరివారములు

అక్కాల మరణము

వింగ్ రేణి కాలేజీ నందు యెంగు హాకిరుల మోడిం మనుమరాను శాశ్ కూలి వాడు దెబ్బల మధ్యన నరకి మరణించెను.

మరణశిక్ష

తాను నిజాముల్ ముల్కు అసఫజాహీ వంశములో జేసిన వాడననియు, ఈ రాజదేశపు రాజునకు సంబంధీకుడననియు చెప్పుకొను అలీమహమ్మదు భార్యను మహిదీమియ్యాను హత్య గావించినను నేరముపై ఉన్నతి న్యాయ సభవారు మరణశిక్ష విధించిరి. ప్రభువుగారి యనుజ్ఞపై యితకాగ్య రూపము నత్తు తేలును.

మోటారు ప్రమాదము

అల్వాల జాతరనుండి మొన్న ౭వ డిసెంబరు ఉదయమున నొక హిందూ మహాశయుడు సికింద్రాబాదుకు మోటారులో పోవుచుండగా మార్గమధ్యమున కొన్ని సైకిళ్లు వచ్చెను. వానినుండి తప్పించుకొనవలెనని మోటారును పక్కకు మరల్చబోగా మోటారు నది మార్గము ప్రక్కనున్న గుటకు పడెను. మోటారు పాలవరకు చెడెను. అదృష్టవశమున మోటారు హరదకిని హిందూ మహాశయునకును యెట్టి ప్రమాదమును సంభవించలేదు.

సప్తమాంధ్ర విద్యార్థిసభ

గుంటూరు

అధ్యక్షులు ప్రొఫెసరు టి. ఏ. పురుషోత్తం [ఎం. ఏ.] గారి ప్రారంభోపన్యాస సంగ్రహము

నేంటివల పౌర్ణ పురిలో పట్టపధాన సభలో నుపన్యసించి యుంటే.. మనమిట్టునుగల యదార్థవిషయములను మనము బాగుగా గ్రహింప గలుగువట్లు మనలను సిద్ధపరుపజాలు విద్యను విద్యయనుపేరు సార్థకము కాజాలదు. పాశ్చాత్య దేశమునకును పాశ్చాత్య విజ్ఞానమునకును స్వర్గ్యహాయములందును సన్నిహితులగు ప్రజలమగుదుము ఐదేను కలిగింపజాలని విద్య నిరర్థకము. అని నేనాసభలో నుడివియుంటిని. నేను మనము మన శిశువులను తల్లిచే పాలిప్పించక విదేశములనుండి ఎమ్ము పాల్పాసాలను పోయుచున్నటులే మన విద్యార్థులకు దేశీయ విజ్ఞానము కలిగింపక విదేశీయముల నే నూరిపోయుచున్నటులచే వారు ప్రాజ్ఞులకు సరికి విదేశీయ ప్రాయులుగా తయారగుచున్నారు. వారు పాశ్చాత్యదేశ సంబంధమగు సుఖ సంపదలతో పొల్గొనజాలరు. దేశీయులు భావములు వారి తలకెక్కవు. వారు దయాహీనులును అస్థిరచిత్తులును వికలమనస్కులై కన్నతల్లి యూరు తలనుండి యును అన్యుల బిడ్డలవలెన మెలగుచుందురు. వారు పాశ్చాత్యత్వమును అలవరచుకొనుట ఆశ్చర్యకరము. అదే సాంఘికముగ కూడ ముఖ్యతమ మగు విషయమును మనమిప్పుడే గ్రహింప నారంభించితిమి. కళ కవిత్వము సంగీతము, నృత్యము, ఉత్సవము, వస్త్ర ధారణము, అలంకారము, భగవదారాధన, మున్నగు సకల విషయములందును సహజముగ దేశీయ విజ్ఞానము విస్మృతిగాకముగ వెల్లడించుచుండెను. అన్యదేశపు సంప్రదాయములను మాత్రమే భావముల నిట్లు గ్రహించుచున్నారు,

పాశ్చాత్య ముద్రణ శాంతియుగ్రమమున నిరూపింపబడు నున్నది నాకిపుడిట్టి ధనమునులేదు.

మనదేశమున కొన్ని రకముల వారేనే యిట్టి ప్రశాంతిచే ముఖ్యముగా లభింపవలెనని యున్నది పది పన్నెండేండ్లనుండి దేశమునందు గ్రహావలయు ప్రబలముగా ప్రజ్వరిల్లినవి. మనల దాస్య శృంఖలములు బంధించిన పాశ్చాత్యులు పెక్కుసారులు మనలను పరాకిన పరంపరలకు పాల్పరిరి. మన దేశీయులు నిరాశాహతులై తమ ఆగ్రహమును వేలవేల వెల్లడించిరి. అసహాయోద్యమము విదేశవస్త్ర బహిష్కారము, తీర్మానములు, శపథోక్తులు, ప్రజాభిప్రాయ ప్రకటనము అసంఖ్యాక అనధికార బహిరంగ సభలు, మున్నగు సాధనముల పెన్నిటినో అవలంబించిరి. దేశమున దారు నరక కాగములు తీవ్రనిరాశా భావమును భిన్న విధానములలో సంఘర్షణ నుగురు వెలకొనెను. శిలా హృదయములు పాషాణ హృదయములను ఆరోపించు ల. నోరువిప్పకుండా మాకొఱకేను వరిగలుస్తా మనకొరకు శాసనములు నిర్బంధములు రోటీలు చట్టము మున్నగునవి దేశమును పంకుచేసి మొనరించినవి. ఈ పదేండ్లలోను దేశాభిమానుల హృదయ రక్తము శుష్కభూతమగుచుండెను. నేను ఈ విద్యలతో ని ఆగలేకపోయితిని. నాకిగూడ నట్టులే యయ్యెను. పౌరుషార్యము విశ్వవ్యాప్తమైయున్నదను విశ్వసత్యము నాకు గోచరించి నంతనే నా మనఃక్షోభమంతయు వదలించి నాకు మరల శాంతి కలిగినది ఎవ్వరుగాని ఎల్లకాలమును ఇతరులను పీడింపజాలరు, ఇతరుల నడచివేయజాలరు. ఇతరుల యాపు హూపజాలరు. ప్రపంచమును—మానవ ప్రపంచము నైనను అక్రమింపజాలరు.

పాశ్చాత్య దేశములందు వెనుక మతగురువుల కుండిన అధికారముతో పోల్చిచూచిన మన దేశము నందలి మతగురువుల అధికారము అత్యల్పమనియే తెలుపవలసి యుండును. అంత ప్రబలముగా నుండిన పాశ్చాత్య మతగురువుల అధికారము నుండుటయు కొల్లకముగ నంతరించినది. వారి మూఢాచారము లన్నియును వదలినని మనదేశమున కొందరు అనుమానించుచున్నారు. గ్రామ పంచాయతుల వేర్పాటు గ్రామ పరిపాలన పద్ధతిని నెలకొల్పుట, భావ స్వాతంత్ర్య నిర్ణయము చిత్రకళాభివృద్ధి మున్నగు విషయములలో భారతదేశము ప్రాచీనకాలమున నగ్రస్థానమున నుండెను! కాని సాంఘిక న్యాయము సాంఘిక స్వాతంత్ర్య విషయములలో ప్రాత పద్ధతుల స్వాతంత్ర్యరేఖ పోవుటయెట్టిది తెలియదు, మూఢాచారము మతగురువుల ప్రాబల్యము మున్నగు విషయములలో మనదేశము చాల వెనుకబడియే యున్నది. నేను తెల్లవారి స్వాతంత్ర్యమును కోరుచు మన దీనులను ముసలులకు దేశీయుల సాంఘిక పీడనమే కారణము.

ఆత్మశక్తిత్వమే నిత్యబలము ప్రధానమునని మన మహాగురులు మనకు బోధించియున్నారు. పాశ్చాత్యులు తెలుపకున్ననూ శక్తికి స్వాగతమొసగిరి. మనము గూడ నటులనే మహాశక్తికి స్వాగతమొసగుటకు సంసిద్ధులము కావలెను. మన ప్రాచీన ఘనతను గూర్చిన ప్రగల్భముల నన్నిటిని కట్టిపెట్టవలెను. వినమ్రులము కావలెను. శాంతిని ఆనందమును ప్రపంచమునందంతటను నెలకొల్పుటకు తగినశక్తిని బడయుటకు నలయు పరిశోధనల నొనరించుటకు దీక్షబూనవలెను.

భగవదనుగ్రహము విశ్వమును సంరక్షించుచు వాంఛితార్థములనున్నది. నిర్భీతితోను స్వార్థత్యాగముతోను సర్వసమర్పణము గావించి వానిని వదిలి మాజీవితము లను బాగుగా వికసింపజేయుదుము

గ్రామ సమాచారములు

దయ్యమో! అవతారమో!!

పదునేను దినముల క్రింద కరీంనగరము జిల్లాలో షేక్‌పేయిన్సీనను జంగ్లాతు చౌకిదారుని భార్యకొక శిశువు జనించెను. ఆశిశువు జననము చుట్టుప్రక్కలంతట కలవరము కలిగినది. కొందరది అవతారమనియు, మరికొందరు దయ్యమనియు అనుచున్నారు. ఆశిశువునకు మూడు నాలుకలు (3 ఇంచుల పొడవు, 2 ఇంచుల వెడల్పు). ఒకటి తలవెనుక రెండు నోటియందు కనబడెను. అది ఆడదో మొగదో నిర్ణయించుట కవకాశము లేకుండెను. అవతారమని దానిని నమ్మిన హిందువులను వారి సోదరులు మహమ్మదీయు లింట అవతార మెట్లు జనించునని ఖండించుచున్నారు. మరికొందరు హిందూ మహమ్మదీయ సఖ్యతకై అవతారము మహమ్మదీయ గర్భమునుండి వెడలెనని యనుచున్నారు. కాని ఆశిశువు దయ్యమో, అవతారమో, హిందూమహమ్మదీయ సఖ్యతా చిహ్నమో, మూడు గంటలకంటె నెక్కువ జీవించలేదు.

హత్య

బిదరునందలి పోలీసువారు డబాల్‌గుండియను గ్రామములో కొక బావినుండి ఒక పురుష శవమును తీసినారు. అతని నామము బాలయ్య. అతని భార్య పలాయనమైనది. కనబడుటలేదు. శవము దగ్గరనున్న చెప్పులనుబట్టి అనుమానముపైన శ్యామరావను నాతని పట్టినారు. శోధన జరుగుచున్నది.

స్ఫోటకము

నల్లగొండయందు దక్కన కొద్ది స్ఫోటక వ్యాధి ప్రారంభమైనదని ఇటీవలి నివేదికవలన తెలియుచున్నది.

సూర్యాపేట

స్వకీయ విలేఖరి.

అవ్వలుసాహేబుగారి దయాగమనము జనాబు అవ్వలుదారుగారు యీతాలూకాయందు పర్యటనము సలుపుచు 24వ తేదీ శుక్రవారము రోజు సూర్యాపేటకు దయచేసిరి. వారుబసచేసిన తామీరాతు బంగళా యంతయు చిత్రవిచిత్ర కాగితపు గొలుసులచేతను, పుష్పములచేతను అలంకరింపబడినది. బంగళా ముందరి విశాల స్థలమునందు దంతెటను వస్త్రికటీరములు యేర్పాటు చేయబడి, ప్రత్యేకమార్గము లేర్పరుపబడి మార్గమునకిరుప్రక్కల నున్న పురాళ్లు వస్త్రములును, పంచరంగుల వస్త్రములచే నిర్మింపబడిన తోరణములును శృంగారింపబడినవి. పసుపురంగుల చెరకు, వస్త్రములచేతను నిర్మింపబడిన ముఖద్వారముపై (వెల్‌కమ్) అని ఇంగ్లీషుతో వ్రాయబడి యుండెను. తహశీలుదారుగారు మంగళ వాయిద్యములతో తెచ్చుకొనిరి. నిన్న నేడు తాలూకదారుగారివద్ద విజ్ఞానపత్రము లొసంగబడుచున్నవి.

మాలు, కోత్వాలి మొదలగు శాఖాధిపతులను మిస్టరు టక్కరు దొరగారు విచ్చేయుదురని గట్టి పదంతి గలదు.

24వ తేదీ ఆదివారము రోజున నల్లగొండనుండి కోత్వాలు మొహతేమీమ్ గారు మోటారుపై వచ్చుచుండగా త్రోవలో ఒక పోలీసు వాని కొమారుని యుద్ధముల నొక బేగారి స్త్రీకి తగిలి గాయము ముందు వెళ్ళుచుండగా దానిని యా యుద్ధముల గైకొని మోటారుపై దిమికొని యిచ్చటికి విచ్చేసిరి.

ఈ గ్రామమునకు సమీపమునగల ... గ్రామమునందు ఒక యాదవుని మరియొక యాదవుడు మాటపట్టింపుపై గొడ్డలిచే తలపై మోదుటచే బలమైన గాయములు తగిలినవి. బహుశా ౧౦ రోజున నాగేశు మోటారుపై హైదరాబాదు నందలి కేంద్ర వైద్యాలయమునకు పంపబడెను.

మేలాపాలో జరిగిన వైశ్యవితంతూద్వాహమునకు యిచటినుండి లాభిశెట్టి లింగన్న గుప్త యామారామనరసయ్య గుప్త గార్లు వెళ్ళిరి.

యిచటి వేదాంత మందిరమునకు సొంతభవనము లేకపోవుటచే భవన నిర్మాణమునకై విరాళములు వసూలు చేయబడుచున్నవి.

ప్రొఫెసర్ యస్. రాధాకృష్ణన్ గారి స్నాతకోపన్యాస సంగ్రహము

మానవ ప్రపంచమంతయు మున్ముందునకు పరిగెత్తుచున్నది. భారతీయులు మాత్రము కదలక మెదలక స్తంభించి యుండుటకు వీలులేదు. క్రొత్త భావములు ప్రవహించుచుండుటచేతను అల్లకల్లోలమగుచున్నవి. ఈ నూతన భావ సంఘట్టనము, నూతన సాంప్రదాయ తరంగములు మనలను చుట్టుముట్టినప్పుడు మనకు మనస్సు కలవరమగుచున్నది. పూర్వాచార పరాయణులు క్రొత్త పద్ధతులను, అంగీకరించక పాలు ద్రాగు పిల్లులవలె కండ్లు మూసికొనియున్నారు. కాని ఈ క్రొత్త పద్ధతులును నూతన సాంప్రదాయములును క్రమేణ సంఘములో వ్యాపించి పూర్వాచార పరాయణులను నిలువ నీయక తరిమి వేయగలవు. సంస్కార ప్రియులు వారివలె గాక సనాతన ధర్మంబులను ప్రాచీన చరిత్రలను తలపెట్టుటయే లేదు. పూర్వుల గాథలు అగౌరవ విషయములుగా భావించుచున్నారు. విజాతీయములైన సాంప్రదాయములు మనకు నూతన జ్ఞాన తేజమును కల్పించుచున్నవి, సజాతీయములైన సాంప్రదాయములు హృదయ రంజకములై భావి వ్యక్తాభివృద్ధికి సంకల్పోత్సాహములను కల్గించును. కాబట్టి విదేశీయుల క్రొత్త పద్ధతులను మన ప్రాచీన సాంప్రదాయములను సమన్వయించవలసియున్నది. మన పూర్వ పద్ధతులనే పునరుద్ధరించి నవయుగ పరిస్థితుల కనుగుణ్యముగా సంస్కరించుటవల్ల పూర్వాచార పరాయణులకును సంస్కార ప్రియులకును ఇరు పక్షముల వారికిని సమాధాన కరమైన మార్గమేర్పడ గలదు.

దేశములో గల్గిన నూతన యభీష్టములను ఈడేర్చుటకై మన విశ్వవిద్యాలయములు పాటుపడవలయును. కళాసాహిత్యముల యందు విశ్వవిద్యాలయము వారొసంగెడి విద్యాశిక్షణలో మన జాతీయ సారస్వతమునకు ఎక్కువ ప్రాధాన్యము నొసగవలయును. ఈ ఆంధ్ర విశ్వవిద్యాలయము వారు ఆంధ్రుల ప్రాచీన సాహిత్యమును కళా విశేషములను చారిత్రక ప్రమాణ గ్రంథములను బాగుగా పరిశోధించి విశ్వసనీయమైన ఆంధ్రదేశ చరిత్ర నొకటి ప్రమాణ గ్రంథముగా తయారు చేయవలసి యున్నది.

అంతరాత్మ వికాసమునకు కావ్యకళా సాహిత్యము లెట్లు తోడ్పడునో అట్లే జాతియొక్క భౌతికైశ్వర్యమునకు ప్రకృతి శాస్త్రపరికల్పిత పారిశ్రామిక విద్యలును తోడ్పడును. ఇక్కడయున్న విద్యార్థులకు ఆధిమాన్య శాస్త్రములను ఏర్పరచి ఆయా శాస్త్రముల విద్యాశిక్షణ వృద్ధిపరచుటవల్ల ప్రకృతిశాస్త్ర వాదులైనను [illegible] విద్యార్థులు [illegible] మేలుగా నున్నది. కాబట్టి ఇట్టి [illegible] శ్రద్ధవహించి [illegible] ప్రకృతి శాస్త్రములు ప్రతి ఘట్టమునను [illegible] దియుటలో [illegible] శాస్త్ర పరిశోధనల వల్ల [illegible] సౌఖ్యములను హెచ్చుచుటయే కాక [illegible] చేయుచున్నవి. కాని ఆత్మజ్ఞానము సంపాదించుటకు దారిద్ర్యము అవసరమని వాదించుట తప్పు. సిరిసంపదలను బుద్ధిపూర్వకముగ విడనాడుటవలన ఆత్మజ్ఞాని యగువాడు దారిద్ర్యమునే కోరుచున్నాడు. కాని జనసామాన్యమంతయు దారిద్ర్యములో మునిగియుండుటవల్ల బుద్ధిమాంద్యమును అప్రయోజకత్వమును తేటతెల్లమగుచున్నవి. ఈ భౌతిక సంపదలన్నియు ఆధ్యాత్మికాభివృద్ధికి సాధనముల వంటివి. విధి విధానములు అనుల్లంఘనీయములనియు, కర్మపాశములను లలాటలిఖితములను తప్పింప జాలమనియు శుష్క వేదాంతములు చెప్పి వ్యర్థ వైరాగ్యమును పూనుటవల్ల చిత్తశుద్ధిని పొందజాలము.

సంఘములోని మధ్యతరగతుల వారికి జీవనోపాధులు లేక నిర్వ్యాపారత్వము హెచ్చుచున్నది. పరిశ్రమలయందును, వాణిజ్యములయందును మన యువకులు ప్రవేశించి పనిచేయుటకు హిందూదేశమందట్టి యవకాశములు కల్పింపబడలేదు. విద్యార్థియొక్క జీవిత యాత్రయంతయును వ్యర్థమై, నిరర్థకమై విషాదాంత నాటకముగ పరిణమించుచున్నది. మన దేశపు విద్యార్థికి సాహిత్యగ్రంథ పఠన మెక్కువ తలమున్కలుగా నున్నది. చేతి పనులను చేసుకొనుట గౌరవలోపమని యువకులను చేబట్టి లెక్కలవ్రాయు గుమాస్తా యుద్యోగములు గౌరవదాయకములనియు భ్రమించుచున్నారు. ఫ్యాక్టరీలలో పనిచేయుట గాని పొలములను సాగుచేయుట గాని గౌరవభంగకరములు కాజాలవు.

సాధారణ బి. ఏ. తరగతులకంటె, ఆనర్సు తరగతులందును, పోస్టు గ్రాడ్యుయేటు తరగతులందును జ్ఞానాభివృద్ధి దాయక శాస్త్రపరిశోధనలు చేయుటకెక్కువ అవకాశము కల్పింపబడును. కళాశాలా విద్యార్థులకివి ఉత్తమ తరగతులు. కాని కళాశాలలోని క్రిందితరగతులకును (ఇంటరుమీడియేటు, బి.ఏ. తరగతులు), ఆనర్సు పోస్టు గ్రాడ్యుయేటు తరగతులకును అన్యోన్య సంపర్కము లేదు. ఆనర్సు, పోస్టు గ్రాడ్యుయేటు తరగతులకు మాత్రము ప్రత్యేక కళాశాలలు నెలకొల్పుట మంచిది కాదు.

ప్రకృతి శాస్త్రములు మాత్రమే ఒక విద్యాకేంద్రమునందు పెంపొందించి వేరొక విద్యాకేంద్రమునందు కళాసాహిత్యములు మాత్రమే పెంపొందింపజేయుట ఉచితమైన పనికాదు. పరిశీలనాధోరణియు సత్యాన్వేషణాదృష్టియును హేతుబద్ధమైన [illegible] బుద్ధియును విద్యార్థులయందు కలిగించుటకై విశ్వవిద్యాలయమువారు ప్రయత్నించవలెను. ప్రశస్తమైన [illegible] శాస్త్ర జ్ఞానమునందు [illegible] నియమింప [illegible] విద్యార్థులయందు [illegible] కాబట్టి ఆంధ్ర విశ్వవిద్యాలయమువారు [illegible] నియమించుటలో చాల శ్రద్ధ వహించవలెను. ప్రజ్ఞానిధులై శాస్త్రపరిశోధన చేసిన వారినే నియమించవలెను.

గవర్నమెంటువారు [illegible] విద్యాభివృద్ధికి తగిన ద్రవ్యమునే సహాయము చేయగలమని చెప్పుచున్నారు. వంగరాష్ట్రపు గవర్నమెంటువారు [illegible] లక్షల రూపాయలకు మించి ప్రతి సంవత్సరము ను వెచ్చించుచున్నారు. కలకత్తా విశ్వ విద్యాలయమునందు ఢాకా విశ్వ విద్యాలయమునందును [illegible] కళాశాలలను నిర్వహించుచున్నారు. ఇట్టి [illegible] ఈ ఆంధ్ర విశ్వ విద్యాలయపు చాన్సలరుగారగు గవర్నరు గారు ద్రవ్యము లేదు, ద్రవ్యము లేదని [illegible] పరచుట భావ్యము కాదు. ప్రభుత్వ సహాయమే కాక ఆంధ్ర దేశములోని లక్ష్మీ సంపన్నులును దాతృత్వములను విశ్వ విద్యాలయమునకు భూరి విరాళములను ఒసంగి విద్యార్థుల వేతనముల కేర్పాటుచేసి తమకీర్తి శాశ్వతమగునట్లు చేయవలయునని కోరుచున్నాను. ఆంధ్ర విశ్వ విద్యాలయముయొక్క ఆదర్శ వాక్యముగా ఉపనిషత్తులలోని ("తేజస్వినావధీతమస్తు") అను జ్ఞానోపదేశము స్వీకరింపబడినది. మన విద్యాకృషివల్ల శాస్త్ర పఠనమువల్ల ఆత్మతేజస్సు వికసించును గాక. ఆత్మతేజః ప్రభావమువల్ల కార్యదీక్షను వహించుటకు వీర్యవంతులమగుదుము గాక.

ఆంధ్రులలో ఏకీభావము పెంపొందునట్లు ఇంకొక రాష్ట్రవాసులందు పెంపొందజాలదు. ప్రాత పద్ధతులనే పట్టుకొని ప్రాకులాడునట్టి పూర్వాచార పరాయణులు ఆంధ్రులలో తక్కువ. ఆంధ్రుల యందుగల నిష్కాపట్యమును, ఉదార భావమును సుప్రసిద్ధములు. మన సంఘ సంస్కారాభిలాష సజీవముగానే యున్నది. మన సాంఘిక నీతియును కల్పనా సామర్థ్యమును పూర్వ సాంప్రదాయములమూఢ విశ్వాసములవల్ల కొంత మసిగుడ్డియున్నది. ఇతర రాష్ట్రవాసులకంటె ఆంధ్ర స్త్రీలకు సాంఘిక స్వేచ్ఛాస్వాతంత్ర్యములు కలవు. కాబట్టి ఈ విశ్వ విద్యాలయము ఆంధ్ర యువకులను, ఆంధ్రయువతులను విద్యాగరిష్ఠులుగా శిక్షణము చేసి ఆంధ్ర దేశమున [illegible] నిరంతర వాహిని సలిలధారలవోలె [illegible] నప్పుడే దేశము చిరకాలములో నూతన విజ్ఞాన తరంగములతో వెల్లివిరిసి మహర్షులకు నిలయమై, ధర్మ ప్రబోధముల కాలపట్టయి వెలయగలదు. మీరిదివరకు కనివిని యెరుగని కష్టములతో భవిష్యజ్జీవితమునందు మీరు సాధించవలసి యున్నది. మీ కర్తవ్యమును మీ ధర్మములను దీక్షాబద్ధులై నిర్వహించుటకు తగిన ఆత్మత్యాగము, ఆత్మ పరిజ్ఞానము భగవంతుడు మీకు ప్రసాదించును గాక! మీకు శుభములు గలుగు గాక!

మెదకు
(స్వకీయ విలేఖరి)

ఊహింపుడు

కారణములేని కార్యములేదను. ఎచ్చటెచ్చట బాగయుండునో అచ్చటచ్చట యుక్తి యుండును. కావున కారణములబట్టి కార్యముల నెరుగ ఈ జిల్లా పరీక్షాధికారి సంఘము ఇన్స్పెక్టరు శ్రీయుత వేంకటరావు గారిచెంతనుండి సంగారెడ్డికి మార్పబడిరి వారిస్థానమున వేరొకరు క్రొత్తగావచ్చిరి. ఇదివరకు ఆఫీసుగా వాడబడుచున్న గృహమే వారివిడిది యయినది. ఒకరే యున్నారు కాని వారి యాఫీసు మాత్రము పెంచినదే యుండును. వారి యాగమన సంతోషమున గాబోలు 24—3—37 బుధవారము సాయంత్రము నాలుగు గంటలవేళ ఆఫీసులో పలువురు కలకలలాడుచుండిరి. అయిను గంటల కొకరుకు లోపల లోపల మానమయిన మోసనలె, స్వస్వరూపావంద నిమగ్నులైనట్లు బయల్వెడలిరి. కారణమునే జూచినది చెలిపిరి. కార్యమును మీరే యూహించు కొనుడు చూతము.

ఆముదపు చెట్టు

చెట్టులేని యూరిలో నయ్యదియేమహా వృక్షము. ఈ యూరిలో నొక సంఘమయిన ప్రజలు సాల్గొనుచున్నది. లేదనియెడు యపవాదమున కెప్పుడంతగా నవకాశములేదు. పేలయిన భద్రకాళి భజన సంఘమను పేరుతో సీయూరి అంజనేయుస్వామి యాలయమున వర్తకులును, దళితులు గొందరుచేరి ప్రతి శుక్రవారము భజన చేయుచురని వింటిమి కనుటిమి. కాని వర్తక శిఖామణులు మాత్రమువద్ద నిశీధమునకే ప్రత్యక్షమయి, కొలది కాలములోననే యంతర్ధాన మగుదురని చెప్పుదురు. అయిన నిదియేమూను గర్వింప దగిన విషయమని దలంచుచున్నారు గారు! 'కాకిపిల్ల కాకికిముద్దు' అయితే విద్యార్థులు. [illegible] వాని శనివార భజనసంఘము కొలము, పద్ధతి, క్రమము ననుసరించుటలో నాశ్చర్య మెద్దియులేదు.

ఇదియు నటులనే

ఎన్నటి జూచినా మాయూరి యదృష్టమంత మాత్రమే యున్నది. ఇచట హైస్కూలు పురాతనమయినది గలదు. హెడ్మాస్టరు గజిటెడ్ ఆఫీసరు కాని మిడిల్ పిల్లలు పరీక్షలను మాత్రము సంగారెడ్డి (మిడిల్ స్కూలు గలపోటున) కేంద్రమునుండి (లేనిచో హైదరాబాదు) అనకాశముండిన నిటుల బిల్లలన నవసర వ్యయములు పాల్పడుచుండెల, హెడ్మాస్టరు గారే అయి యిచట పరీక్షా కేంద్రము పెట్టించ రాదా? నాస్కూలు లేని వారు గారిచ్చుమని ప్రయత్నించుచుండి నన్నవారు గానిని నుపయోగింపు కొననైన ప్రయత్నింపక లేవారికంటే నన్నాయమేనని బాధపడు చున్నారు. "కుంజరయూథంబు దోమకుత్తుకసొచ్చె" నని యనుము.

అగ్రజాతి

వాలోహిత్యమునకై మా యూరి బ్రాహ్మణులు రెండువిభాగములై నాస్తి వాదములతో ప్రారంభించినారని రెండవ పెట్టుకొనుచు కెక్కినారు. నాడీకి మచ్చరములు పెరుగుచునే యున్నవి చూడగా ధర్మమొకటే మాత్రము విడచిన శాస్త్రము బోధమున తులదోచుచున్నది ఇటుల కొమ్ములు ధరింపక మహా మహా పాత్కర్యములు [illegible] అగ్రజాతి నిటుల కనుచునే యున్నారు. ఇక ఆయగ్రజాతియుల పతితులు, పెద్ద కావర్లయము [illegible] చుంచుకుచే నేటి యువకులు కిచటి ప్రవేశము, కలుగుబ చూపెదమయినది ఒకరిని తెలిసిన మార్గము మరొకరికి తెలియనిమార్గము ఒకరి నడిగిన వేరొకరికి జూపించుచు పెద్దలుదాని మగకువచ్చిన, నాము గడు ఐమువని కాబోలు.

అత్యధిక ప్రసంగము

ఒకమూ రధిక ప్రసంగాలవారు పాశ్చాత్యమానవ తత్వవేదియగు నొకరని మానవ జీవితవిభజనలో నాక యు. శముగు వలంకారము మగ్గడించును స్త్రీల జీవిత విభజన గావించినచో సగభాగ మలంకారమునకు బోవునని వ్రాసియుండెనని. ఇది నిజమై యుండుటను గుఱించి విమర్శింప బూనలేను. కాని పురుషులకు మాత్రము పై పండితునిచే నిర్ణయింపబడిన కాలము సరిపోవునా యని సందేహముం చిలయున స్త్రీలకుగల యలంకార విషయము లెన్ని యున్ననో యన్నియు బురుషులకులేవా, స్త్రీలు తలదువ్వికొని పాపట దీర్చుకొందురు. నాగరకుల మనబడు పురుషులను క్రాపింగు చెయ్యికొని పాపట దీర్చుకొందురు. వారు శిరోభూషణముల గంటా భరణముల ధరింతురు. వీరు శిరో వేష్టము కాలర్ నెక్టయి యుంతురు. వారికి అవికి, జాకెట్టు మొదలగునవి ధరింతురు. వీరు బనియను, షర్టు, వేయుచుకోటు, ఓవర్ కోటుల వేసికొందురు. వారు కంకణాలు బెట్టుకొందురు. వీరు కఫ్లు గుండీలు, రిస్టువాచీలు, ఉంగరములు, వారు మెటియలు పెట్టుకొనునవి వీరు బెల్టులు ఇటుల నెన్నియో నున్నవి. వారికే యుపకరణముల లంకారమునకు గాలమునో వీరికి నన్నియు గొన్ని యెక్కువ గావలయును. ఇక సద్గానవీరికంటె స్త్రీల కెక్కువ సమయము గావలసి వచ్చునా? స్త్రీ పురుషులిరువురును క్షణ భంగురమయిన ఈ దేహము నలంకరించికొని మురియుటలో దమ యమూల్య జీవితము వ్యర్థము గావించుచున్నారనిన నత్యధిక ప్రసంగమా

ధ్యేయము చాలినది కాదు

లేనిచో మెదక్కు సీయూరి వెస్లియన్ మిషన్ కాంపౌండులో నిచటి ప్రధానాచార్యులయిన రెవరెండు పోసనేటు హారగారు తమ్మోహాముతో దమ స్వంత ఖర్చుతో యెంత ఆడంబరముగ బెద్ద వెచ్చించి ధర్మాత్ర క్రిస్టియను లెల్ల దొకచోట జేరి యొకరి నొకరు లోకరీతుల గాగలుగునటుల ఆంధ్ర క్రిస్టియన్ కాన్ఫరెన్సు ప్రకాశ పాత్రముగ సమావేశ పరచినది మిషనరీ బహుత్వములు [illegible] పలువుర మనముల కెక్కిన మాయలవారి మిస్సమ్మ గారి పరమాణ విషయము భీమయిన భారత నారీ సం ఖండించి నూతన యుద్ధచర్య నిరసింప కార్యక్రమమున నొక యంశముగ మొదలు బెట్టియు నైనా లేటవకలుగును? దివాకరు పదగి దేశోని [illegible] క్రమా [illegible] కున్నటియే వారి ప్రబంధమునునమ్మతిని వారి ప్రజలయుత్పన్న పరిస్థితులకు దగిన సూచనముని గ్రహింప చ్చును మిసంబరు ౧ నుండి ౧౫ వరకు మెథడిస్ట్ కాన్ఫరెంసులో దక్షిణ యిండియా వెస్లియన్ మిషన్ సినాడ్ (Synod) జరుగును అద్దానియందు మిషనరీలారా సేకరించిన కాన్ఫరెన్సు తీర్మానముల నన్ను మున్ను జరుపబడిన కాన్ఫరెన్సు నిర్ణయము నిరోధ మహనర విషయము విచారణము గావింతురు.

హైదరాబాదు
బజారు ధరలు

ధరలన్నియు హాలీలు
పల్లా — ౧౨౦ సేర్ల తూకము
సేరు—౨౫ తులములు.
(మార్గశిర బ౹౨)


	ధరలు
పెద్దకందిపప్పు	౫౫ ౨౫ ౦ ౦
చిన్నకందిపప్పు క్రొత్తవి	౨౭ ౦ ౦
నానక్ రాం బియ్యము	౨౪ ౦ ౦
కాకపిచోడి బియ్యము	౨౯ ౦ ౦
యిలాయితి పలుకు పెద్దవి	౨౫ ౮ ౦
పేరుసన్న బియ్యము	౨౬ ౦ ౦
గపుడబియ్యము	౧౯ ౮ ౦ ౨౨ ౦ ౦
పిసోడిబియ్యము	౪౫, ౫౦, ౦ ౦
ఆరకోటుబియ్యము	౨౨ ౦ ౦
రామసాగరాలు పాటివి	౨౫ ౦ ౦
సన్నమిరిచి క్రొత్తవి	౩౦, ౪౫ ౦ ౦
ౘంకపప్పు	౧౬ ౧౨ ౦
మినుములు క్రొత్తవి	౨౪ ౪ ౦
శనగలు	౨౦ ౦ ౦
ఉలవలు	౧౫ ౧౨ ౦
యర్రగోధుమలు దేశంవి	౨౫ ౦ ౦
శరబతిగోధుమలు	౨౩ ౦ ౦
బన్సీగోధుమలు మంచివి	౨౯ ౦ ౦
మక్కాగోధుమలు	౨౨ ౮ ౦
జాలియగోధుమలు	౨౬ ౦ ౦
పచ్చజొన్నలు	౧౧ ౮ ౦
ఉలిగడ్డ	౯ ౦ ౦
నువ్వులు తెల్లవి	౨౫—౨౭ ౦ ౦
పెసలుపల్లవి పచ్చవి క్రొత్తవి	౧౬, ౧౭ వరకు
గడ్డినువ్వులు	౦ ౦ ౦
తెల్లపులుపలు	౧౪ ౦ ౦
నల్లపులుపలు	౧౬ ౦ ౦
పసుపు	౨౨ ౦ ౦
బెల్లము	౨౬ వరకు
కందులు	౨౨ ౮ ౦
ఆముదములు	౧౫ ౮ ౦
చింతపండు	౨౫, ౨౮ ౦ ౦
ఆవాలు	౦ ౦ ౦
సెనగలు ౹౧ ౧౬	౧౨ ౦
ఆమిదం ౹౧ ౧౨	౫ ౪ ౦
ధనియాలు ౹౧ ౧౬	౯ ౪ ౦
మంచినూనె ౹౧ ౧౨	౬ ౦ ౦
ఎల్లిగడ్డ ౹౧ ౧౨	౪ ౨ ౦
నెయ్యి ౹౦ ౧ ౹౮౦	౬౨ ౦ ౦
నెయ్యి ౹౧ ౨ ౹౮౦	౪౦ ౦ ౦
అల్లము ౹౧ ౧౨	౨ ౮ ౦
వెండి ౹౧ ౧౦౦	౬౯ ౧౨ ౦
బంగారము తులం ౧	౩౬ ౦ ౦
సావరిను కొత్తది	౧౫ ౪ ౦
నోట్లు	[illegible]
పౌండ్	[illegible]

పరిభత్వావసరములు పూర్తిజేయును.

ప్రపంచము నందన్ని సంస్థలును డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లను ఉపయోగించును. జమైకాలోని కింగ్స్టనునందును, బొంబాయినందును, దక్షిణాఫ్రికాలోని కేపుటౌనునందును, తపాల శాఖ వారును ఆస్ట్రేలియానందలి ఇతర ప్రభుత్వ శాఖలును, ఈ బండ్లను వాడెదరని చెప్పిన తక్కువయే.

బలమైన ఫ్రేములును, స్ప్రింగులును, బలమైన ఇతర భాగములును నుండుటచే చాల ప్రయోజనకారులని మీరాకే తేటపడును. అందఱును ఇతర రకముల బండ్లకన్న డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాల మేలైనవియును, తక్కువ వ్యయమునకే వచ్చియు, ఏల చెప్పెదరు.

ఇతర వివరములు కోరువారును, నకలు తెలుసుకొనువారును, దిగువ విలాసమునకు వ్రాయవలయును.



Meets Government Specifications

Hundreds of public institutions throughout the world employ Dodge Brothers Commercial Cars. The Post Offices at Kingston, Jamaica; at Bombay, India; at Capetown, South Africa; and several government departments in Australia—to mention only a few.

Deep, heavy channel frames, reinforced all-vanadium springs, ample body dimensions, the prodigal use of fine alloy steels and drop forgings—all tell a story of exceptional efficiency. All tell why Dodge Brothers Commercial Cars render better and more economical service than most light trucks of much larger *rated* capacity.

Dodge Brothers Screen Commercial Car	
Dodge Brothers Touring Car	
Graham Brothers 1-Ton Chassis	
Graham Brothers 1½-Ton Chassis	
	Delivered

బొంబాయి సైకలు ఏజెన్సీ

అండు మోటారు లిమిటెడ్.
౫౨, ౫౩, జేమ్సుస్ట్రీటు,
సికింద్రాబాదు (దక్కను)

[illegible]

DODGE. BROTHERS COMMERCIAL CARS

REG. No. N. 45 REG. No. M. 2185

గోలకొండ పత్రిక.
ట్రూపుబజారు హైదరాబాదు, దక్కన్.
సంవత్సరము చందా రు. ౬-౦-౦
అర్ధసంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతి ౦-౧-౮

STAMP.